క్లుప్తంగా

18న సంత వేలం

సంస్థాన్ నారాయణపురం: ఈ నెల 18న మండలంలోని వావిళ్లపల్లి గ్రామ వారాంతపు సంత వేలం నిర్వహించనున్నట్లు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువులు, కూరగాయలు, పండ్లు, చిరు దుకాణాల సంతకు వేలం జరుగునుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాల కోసం 9049746715 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కృష్ణా రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన చింతకుంట్ల కృష్ణారెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ శుక్రవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ సురేశ్, జిల్లా అధ్యక్షుడు బర్రె నరేశ్, అసెంబ్లీ అధ్యక్షుడు అవేస్ చిస్తిలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా ఇంజమూరి ప్రభాకర్

బీబీనగర్: మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని భట్టుగూడెం గ్రామానికి చెందిన ఇంజమూరి ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. ప్రధానక కార్యదర్శులుగా సుధాకర్ రెడ్డి, పాండురంగం, ఉపాధ్యక్షుడిగా యాదగిరిగౌడ్, గణేష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులుగా ఐలయ్య, పాండురంగం ఎన్నికయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ నూతన కమిటీని శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కురుమ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఆకుల చంద్రమౌళి యాదవ్, ఉపాధ్యక్షుడిగా బందారపు మల్లేష్‌గౌడ్, చిత్తర్ల కృష్ణగౌడ్, బోడ రాధ, కార్యదర్శులుగా నల్ల వాసుదేవారెడ్డి, దొమ్మాట ప్రభాకర్, జంపాల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్‌గా కొన్నె ప్రశాంత్‌లను నియమించారు.

పంచాయతీ కార్యదర్శిని నియమించాలని వినతి

మోటకొండూర్: మోటకొండూర్ గ్రామపంచాయతీకి కార్యదర్శిని నియమించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎసరి తిరుమలరెడ్డి, చిర్ర రవీందర్, తండ కృష్ణ, ఆలేటి నాగరాజు, రేగు ఉపేందర్, రమేష్, మురళీ, సతీష్, ప్రదీప్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

భూదాన్‌పోచంపల్లి : దాతల సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రాధిక అన్నారు. శుక్రవారం మండలంలోని పిలాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఆ పాఠశాల పూర్వ విద్యార్థి కుడుముల సుధాకర్‌రెడ్డి శుక్రవారం రూ.లక్ష చెక్కును , సప్తవరిణి గోశాల నిర్వాహకులు సత్యనారాయణ, ఉత్తర లు రూ.10వేల విలువైన కుర్చీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో గూడురు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేశ్‌రెడ్డి, విమలాదేవి, జ్యోతి, ఎల్లయ్య, అనురాధ్‌కుమార్, సహజీవన్ రెడ్డి, శ్రీదేవి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు డి.రేపాక, ఆజీంపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతన్న పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెడే చంద్రయ్య సహకారంతో పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివాజీ, యాదగిరి, జానీ, సతీష్, సన్నీ, మత్స్యగిరి పాల్గొన్నారు.

సీపీఐలో చేరిక

మోత్కూరు : గత ఏడాది బీఆర్ఎస్‌లో చేరిన జంగ నర్సయ్య, నిలిగొండ అశోక్‌లు శుక్రవారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి సమక్షంలో సీపీఐలో చేరారు. బీఆర్ఎస్ విధివిధానాలు నచ్చకనే తిరిగి సీపీఐలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పుల్కరం మల్లేష్, అంజయ్య, యాదగిరి, కన్నయ్య, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని 11, 19వ వార్డుల్లో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్‌లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు పాల్గొన్నారు .

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆ వార్డు కౌన్సిలర్ దండబోయిన అనిల్ యాదవ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటి తొట్లు

గుండాల : వేసవి కాలంలో పశువుల దాహార్తిని తీర్చడానికి లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నీటి తొట్లు నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారాయి. గతంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో నీటి తొట్లను నిర్మించారు. ఈ నీటితొట్లను ప్రస్తుతం వినియోగించకపోవడంతో తొట్లలో పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నీటితొట్లను అందుబాటులోకి తీసుకు రావాలని రైతులు, పశువుల పెంపకందారులు కోరుతున్నారు.



మాసాన్‌పల్లిలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి

జనరేటర్ ఉన్నా.. ఉపయోగం సున్నా..

ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే ప్రజలకు అందించే సేవలు నిలిచిపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన జనరేటర్లు పనిచేయక అలంకార ప్రాయంగా మిగిలాయి. ఆత్మకూరు(ఎం) మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న జనరేటర్ ఎనిమిదేళ్లుగా మరమ్మతులకు గురై పనిచేయడం లేదు. లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన జనరేటర్‌కు మరమ్మతులు చేయించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. వేసవిలో కరెంటు కోతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి అలంకార ప్రాయంగా ఉన్న జనరేటర్‌కు మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వృథాగా ఉన్న జనరేటర్

ఘనంగా కాన్షీరాం జయంతి

భువనగిరి/భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్షీరాం జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్, నాయకులు గాలయ్య, అశోక్ యాదవ్, శాంతికుమార్, మహేష్, సంజీవ, శ్రీకాంత్ , నరేందర్, శివ, నరేందర్, స్వామి, శ్రీకాంత్, రాంబాబు, వెంకట్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని రాజీవగాంధీ చౌరస్తా వద్ద ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో, తొర్రూర్ చౌరస్తా వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్షీరాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రాకేష్ , గుండు కృష్ణ, సుక్క శ్రీకాంత్,సంగిశెట్టి కిష్టాఫర్, నీలం నరేందర్, పరుశురాం నరేశ్, రవి, పవన్ సాయి, మురళి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్షీరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా ఆడెపు శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుశంగుల కుమార్, బొట్ల శ్రీనివాస్, గంధమల్ల నాని, వేముల యాదగిరి, నర్సింగ్‌రావు, భిక్షపతి పాల్గొన్నారు.



భువనగిరి టౌన్ : కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీఎస్‌పీ నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో బీఎస్‌పీ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్షీరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్కు నర్సింహ, తగరం సుభాష్‌చంద్రబోస్, ఎర్ర దానయ్య, కత్తుల పద్మ, సుక్క లింగస్వామి, కత్తుల నర్సింహ్మ, మాద రమేష్, తూర్పింటి రాములు, సుక్క బుగ్గరాములు, మల్లయ్య, లింగస్వామి, ఉదయ్‌కిరణ్, నితీష్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

రామన్నపేట: మండల కేంద్రంలో కాన్షీరాం జయంతిని శుక్రవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పావురాల నరసింహయాదవ్, మండల అధ్యక్షుడు మేడి సంతోష్, మహిళా కన్వీనర్ బందెల అనిత, ప్రధానకార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మండలంలోని గొలనుకొండ, శారాజీపేట, టంగుటూరు, కొల్లూరు, మందనపల్లి, కందిగడ్డ తండా పటేల్‌గుడెం, శ్రీనివాస్‌పురం, కొలనుపాక గ్రామాల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ అశోక్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఊట్కూరి సురేష్, బాలరాజు, దశరథ, లోకేష్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

బొమ్మలరామారం : ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శుక్రవారం చీకటిమామిడి నుంచి భువనగిరి మండలం వడపర్తి వరకు రూ.18 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వేసవిలో కరెంట్, నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టేందుకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, ఎంపీపీ సుదీర్ రెడ్డి, నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, మోకు మధు సూధన్ రెడ్డి, శ్రీరాములు నాయక్, గొడుగు చంద్రమౌళి,రామిడి జంగారెడ్డి, రాజు నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



సీసీరోడ్లను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

ఉర్సులో పాల్గొన్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి: మండలంలోని సంగ్యా తండా సమీపంలో ఉన్న శ్రీ హజ్రత్ సయ్యద్ మైబూబ్ సుభాని, చోటా బాబా దర్గా ఉర్సు ఉత్సవాల్లో శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, భాస్కర్ నాయక్, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్, మోహన్ బాబు నాయక్, ప్రతిభ రాజేష్, హుమ్లా నాయక్, రఘు, వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

మోత్కూరు : గ్రామాల సర్వతోముఖాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో రూ.22 లక్షలతో చేపట్టనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ, టాయిలెట్స్ సముదాయం, రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సదర్శాపురం గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, పాలడుగులో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు మరిపల్లి యాదయ్య, అంతటి నర్సయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఎలుగు పార్వతమ్మ, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ తీగల నర్సింహా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, నాయకులు పల్లెర్ల భాస్కర్, గొట్టి వెంకన్న, దొండ శ్రీశైలం, తీగల వినోద్, కొమ్ము నర్సిరెడ్డి, లక్ష్మారెడ్డి, అంతటి భగవంత్, దొండ లింగయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

అడ్డగూడూరు : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో రూ.15 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం గ్రామం శివారులో బిక్కేరు వాగులో నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్‌డ్యామ్ పనులు పూర్తయినట్లయితే మండలంలోని కోటమర్తి, అడ్డగూడూరు, ధర్మారం, లక్ష్మీదేవికాల్వ గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగి వందల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిండెంట్ రాచకొండ రమేష్, పాశం సత్యనారాయణ, లాదినేని నాగయ్య, దాసరి భిక్షం, లక్ష్మణాచారి, వెంకన్న, వల్లంభట్ల రవీందర్ రావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : దత్తప్పగూడెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

వైభవంగా ధ్వజారోహణం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత, శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గరుడ ఛాయాధివాసం, హవనం, సాయంత్రం భేరి పూజ, దేవతాహ్వానం, హోమం, బలిహరణం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు, జెడ్పీటీసీ దంపతులు కోట పుష్పలత మల్లారెడ్డి, కోట అభిలాష్‌రెడ్డి, శ్రీజరెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు గట్టు పాండురంగారెడ్డి, అధ్యక్షుడు పాక నర్సింహా యాదవ్, ఉపాధ్యక్షుడు రంగ మధుగుప్త, కోట సత్తిరెడ్డి పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

వలిగొండ : కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సంగం, గోకారం, జాలుకాల్వ, నాగారం, వలిగొండ పులిగిల్ల, మొగిలిపాక, వెలవర్తి గ్రామాల్లో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, బెలిద సునీత నాగేశ్వర్, కుందారపు యశోదా కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, ఎడవెల్లి సతమ్మ యాదయ్య, బందారు ఎల్లయ్య, పాశం సత్తిరెడ్డి, గరిసే రవి, బద్దం సంజీవరెడ్డి, కీసరి రాంరెడ్డి, తీగల కిష్టయ్య, పలుసం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం వేద పండితులు శ్రీమాన్ డాక్టర్ ఎం ముత్తుబట్టర్, దీవి శ్రీనివాస, బిక్కవోలు కేశవాచార్యులు, వీవీఆర్ బీజీఆర్‌కే గౌతమ్ (కృష్ణ)ల బృందం సభ్యుల వేద మంత్రోచ్చారణలతో సంకల్పం, స్వస్తివాచకము, తిషోడ కళశారాధన, ఆవాహనాలు, అర్చన పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిష్ఠాపన విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కూర భద్రినాథ్, కుంబాల ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, వట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిష్ఠాపన విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డిని శుక్రవారం దాచారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ పార్టీ గౌరవ అధ్యక్షుడు అండెం పిచ్చిరెడ్డి, సూరారం నవీన్, నర్సింహ, మహేందర్, లింగస్వామి, లచ్చయ్య, నర్సింహ, భిక్షమయ్య, రవి, నర్సింహ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనరసింహారెడ్డిని సీపీఐ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, అన్నెపు వెంకట్, మల్లేష్, చాపల అంజయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం



భూదాన్‌పోచంపల్లి : స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధి లోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బసవ లింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన రథంలో స్వామి వారిని నెలకొల్పి పట్టణ కేంద్రంలో డప్పువాయిద్యాలు, కోలాటాల మధ్య వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఏనుగు మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం, సిద్దగోని మహేశ్, మధుసూదన్‌రెడ్డి, నోముల యాదిరెడ్డి, మైసగోని మహేశ్, కొండమడుగు చంద్రయ్య, ప్రేమ్‌కుమార్, స్వరూప, ఒంటెద్దు యాదయ్య, అర్వపల్లి శేఖర్, అర్చకుడు మహంకాళి శ్రీనివాస శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి రథోత్సవాన్ని శుక్రవారం కనులపండువగా నిర్వహించారు. కోలాటం, భజనలు చేస్తు, నృత్యాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండు నాయక్, ఉపాధ్యాయులు పద్మలత, రాంబాబు, ఎల్లస్వామి, ఉపేందర్, రాజేశ్వరి, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం హాల్‌టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీకే రాజారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, బాలగంగాధర్‌రెడ్డి, వీరబ్రహ్మాచారి, నర్సింహా రావు,అంజయ్య, కవిత, ధనమ్మ, నాగమణి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారయ్య, ఉపాధ్యాయులు ఎస్.పారిజాతం, సీహెచ్.దుర్గాభవాని, జి.శౌరి, ఎన్.క్రాంతి, ఆశాభేగం, ఆదినారాయణ, సీఆర్‌పీ లింగయ్య పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న పదవ తరగతి విద్యార్థులు

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురాంరెడ్డి, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కొరటికంటి వినోద్‌కుమార్, భూమండ్ల సత్యనారాయణ, గంధమల్ల విశ్వరూపం, దానయ్య, కృష్ణయ్య, పురుషోత్తం, సుల్తానా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ఆత్మకూరు(ఎం): విద్యార్థులు కష్టపడి ప్రణాళికతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, కరస్పాండెంట్ తొర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, అరుణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

రామన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది యాపాల క్రిష్టారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కొమ్ము శేఖర్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్ క్లబ్ బాధ్యులు డాక్టర్ పనకంటి భాస్కర్‌రావు, బొడ్డు శంకరయ్య, గోవర్ధనాచారి పలువురు లయన్స్ క్లబ్ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో వీరశైవ లింగాయత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , భువనగిరి వీరశైవ దిలింగ సమాజం సభ్యులు పిల్లల జంగప్ప, కూర శివ కుమార్, ఉమెంతల బసవేశ్వర్, బండి సురేష్, రాము, అడవప్ప, భద్రప్ప, రాజశేఖర్, శివశంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: గొల్ల కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వైకుంఠద్వారం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బురు శ్రీనివాస్, రేగు బాల నర్సయ్య, గవ్వల నర్సింహులు, అచ్చయ్య, గుండా భాస్కర్, కల్లెపల్లి మహేందర్, వెంకటేష్, సాగర్, జోగు శంకర్, పర్వతాలు, పర్వతాలు, బాలకిషన్, మహేందర్, అచ్చిన సిద్దేశ్వర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మోత్కూరు : రాష్ట్రంలో వివిధ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని దత్తప్పగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మ, చంద్రయ్య, వెంకన్న, ముక్కెర్ల మల్లేష్, కత్తుల చంద్రయ్య, రాములు, లక్ష్మయ్య, వల్లపు యాదగిరి, వెంకన్న, అంతయ్య, ఒర్సు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

ఆలేరురూరల్ : భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని పీవైఎల్ ప్రధాన కార్యదర్శి బేజాడీ కుమార్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కళాశాలలో భగత్‌సింగ్ వర్ధంతికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇక్కిరి కుమార్, రాచకొండ ఉదయ్, లక్ష్మణ్, ప్రసాద్, రాఘవేంద్ర, యస్వంత్, శ్రవణ్, నరేష్, భువనేశ్వర్, ఉదయ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీవైఎల్ నాయకులు

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

భువనగిరి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కవిత కేసు సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగా ఈడీ అధికారులు అరెస్టు చేయడం సరికాదన్నారు. కవితను అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ, మండల కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, ఇట్టబోయిన గోపాల్,సుదాకర్, రమేష్, సుభాష్ పాల్గొన్నారు.

మోత్కూరు : కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మోత్కూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు, జిల్లా నాయకులు సత్యం, మర్రి అనిల్‌కుమార్, జంగ శ్రీను, పానుగుల్ల విష్ణు, కూరెళ్ల పరమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుట్రలో భాగమే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

చౌటుప్పల్ : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ యువజన నాయకుడు ఉప్పు కృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేసే కుట్రలకు రెండు పార్టీలు తెరలేపాయన్నారు. బీఆర్ఎస్‌పార్టీ కేడర్‌ను గందరగోళానికి గురిచేయడానికే కవితను అరెస్టు చేశారన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై హర్షం

భువనగిరి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు దుర్గపతి లక్ష్మీనారాయణ,పట్నం కపిల్, ఉదుత భాస్కర్,రత్నపురం శ్రీశైలం, సంతోష్, నర్సింగ్, రామకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాణసంచా కాలుస్తున్న బీజేపీ నాయకులు